ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 22 -10-2025 | పేజీలు: 16



## మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రాంతాలు


- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రము లోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు . తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్‌లో ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపి తెలంగాణ రాష్ట్రంలోని. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. అలాగే గనులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్, హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలనుఈ సందర్భంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## నవంబర్ నెలలో డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

- పెన్షన్ దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- గోదావరిఖని సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ కమీషనర్ హరి ప్రచౌరీ



4లో

## చట్టాన్ని చేతిలోకి తీసుకొనే అధికారం ఎవ్వరికీ లేదు

- ఇష్టారీతిగా ప్రవర్తిస్తే పోలీసు చర్యలు
- ఇతరులకు ఇబ్బందులు కలి గించకుండా ఉండాలి
- కొందరు వ్యక్తులు పోలీస్ చేయ వలేసిన పనులు చేస్తూ చట్టా న్ని చేతిలోకి తీసుకొనే చర్యలు చేశారు
- అమ్మాయిల ఫోటోలు, అభ్యం తరంగా ఉన్న ఫొటోలు ఉన్నా యని ఫోన్ లాక్కున్న వ్యక్తులు
- ఇతరుల మొబైల్ ఫోన్ లను బలవంతంగా చెక్ చేసి దౌర్జన్యం చేసిన ఇద్దరి పై మావల పోలీస్ స్టేషన్ లో కేసు
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి



7లో



## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రతి ఒక్క పోలీసుకు టుంబాలకు ప్రగాఢ సానుభూతి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ప్రస్తుత జిల్లా ప్రశాంత వాతా వరణానికి కారణం ఒకప్పటి అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే
- విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాక ర్ రావు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ఘనంగా పుష్ప గుచ్ఛాలతో నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు
- ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వ హించిన స్మృతి పరేడ్

7లో



# ఆయన రూటే సపరేటు

### పొన్న ప్రాథమికోన్నత పాఠశా లలో ప్రధానోపాధ్యాయుని అవినీతి బాగోతం

- బ్లాక్ మార్కెట్ కు పిల్లల బి య్యం
- నోటుబుక్కులు మాయం
- స్కావెంజర్ వేతనము స్వా హా
- ఈ ప్రధానోపాధ్యాయుడు మా కొద్దు..గ్రామస్తులు, విద్యార్థులు
- జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి)**

ఆయన ఒక పాఠశాలకు ప్రధా నోపాధ్యాయుడు, ఆయన రూ టే సపరేటు. విద్యార్థులకు, పి ల్లలకు విద్యా బుద్ధులు నేర్పిం చి మంచి బావి బారత పౌరు లుగా తీర్చి దిద్దేవారు. కానీ ఆ యన అలా చేయడం లేదు. అవినీతి అక్రమాలు నేరుపు తున్నారు. అవినీతి అక్రమాలు ఎలా చేయాలో నేరుగా విద్యా ర్థులకు చేసి చూపిస్తున్నారు. విద్యా బోధన పక్కన బెట్టి అ వినీతి అక్రమాలు బోధి స్తున్నా రు. ఆయన అవినీతి అక్రమా లు చూసి తోటి ఉపాధ్యాయు లు, గ్రామస్తులు విస్తు పోయా రు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పొన్నగ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఓ ప్ర ధానోపాధ్యాయిని అవినీతి అ క్రమాలు వెలుగులోకి వచ్చాయి. అంతా నా ఇష్టం అన్నట్లు గా వ్యవహరిస్తున్నారు. ఈ ప్ర దానోపాధ్యాయుని

మిగతా 6లో

# మంచిర్యాలలో ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగ

✦ మోతమోగిన టపాసుల మోత



**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** దీపావళి పండుగను సోమవారం ఆనందోత్సవాల మధ్య ప్రజలు,వ్యాపారస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచె పట్టణంలో పండుగ వాతావరణం చోటు చేసుకున్నది. పట్టణంలోని కాలేజి రోడ్డులో గల గోదావరి నదికి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించారు. మంచిర్యాల పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ గోదావరి నదికి వచ్చి పుణ్య స్థానాలు చేశారు. ఇటీవల వరకు మంచిర్యాల ఒడ్డు వరకు గలగల పారిన గోదావరి లో ప్రస్తుతం నేటి మట్టం తగ్గింది. అయినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఒడ్డు ముందు నుంచి ఒక అర కిలోమీటర్ దూరంలో నీరు మోకాళ్ళ లోతు వరకు గల గల పారుతుండడంతో కుటుంబ సభ్యులతో కలిసి అందులో స్నానమాచరించారు. అనంతరం అక్కడ మహిళలు శివలింగాన్ని ఇసుకతో ఏర్పాటు చేసుకొని పూజలు చేశారు. అక్కడినుంచి ఇళ్లకు తరలి వెళ్లారు. ఇక పట్టణంలోని మార్కెట్ ఏరియా, వెంకటేశ్వర్ థియేటర్ చౌరస్తా, ముకరం చౌరస్తా, కూరగాయల మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో గల వ్యాపార సముదాయాల ముందు అరటి చెట్లను అలాగే పాల పొరుకతో అలంకరించి వాటి ముందు దీపాలను పెట్టి అందగా అలకరించారు . పూజలు చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి లక్ష్మీ పూజలను ప్రారంభించగా, అలాగే కొంతమంది ఇళ్లలో నోములు ఉన్నవారు కేదారేశ్వర వ్రతాన్ని నోచుకున్నారు. ఇక ఆరు గంటల నుంచి టపాకాయల మోత ప్రారంభమైంది. అర్ధరాత్రి వరకు లక్ష్మీ బాంబులు, అన్బ్రేడ్ షేర్ వాల టపాకాయలు, చిచ్చు బుడ్లు, ఇతర మాతాబులు, చిన్నా పెద్దా మహిళలు కాకర కాకర పుల్లలతో కాలుస్తూ ఆనందంగా సంతోషంగా పండుగను జరుపుకున్నారు. గోదావరి రోడ్డు వెళ్లే దారిలో తాత్కాలిక టపాసులు అమ్మే దుకాణాలు ఏర్పాటు చేశారు. కొనుగోలుదారులతో దుకాణాలన్ని కిక్కిరిసిపోయాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో చాలావరకు టపాసుల ధరలు తగ్గినట్లు అనిపించిన ధరలు బాగా ఉన్నాయని వినియోగదారులు ఈ సందర్భంగా తెలిపారు . మొత్తంగా చుస్తే టపాసులు ధరలు పరవాలేదని వారి అభిప్రాయాన్ని తెలిపారు. ఇక పట్టణంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ ,బిజెపి నాయకులు పట్టణంలో తిరుగుతూ అక్కడి వ్యాపారస్తులకు లగే తారసబడ్డ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు.

# సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పర్యటన, సందర్శన..పరిశీలన..

- డబ్బా గ్రామరైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపత్రాలు పంపిణి...
- కార్జెల్లి నుండి గూడెం రోడ్డుమరుమత్తు పనులు పరిశీలన...
- గంగాపూర్, రెన్వెళ్ళిజీపీ భవనాలకు భూమి పూజ..
- కేంద్ర,/రాష్ట్ర ప్రభుత్వాలుప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం నుండి పొలం బాట కార్యక్రమం...
- డబ్బా, రవీంద్రనగర్లో శంకుస్థాపన...





**చింతల మానేపల్లి :అక్టోబర్ 21,(ప్రజాజ్యోతి ):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం తాజా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,డబ్బా, కార్జెల్లి, రవీంద్రనగర్, గ్రామాలు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ డబ్బా రైతు వేదికలో83మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకుమంజూరు పత్రాలు అందజేజేసీ త్వరగా %ఱ%ఇండ్లు పూర్తి చేయాలని, అదేవిదంగా పొలం బాట కార్యక్రమాల్లో భాగంగా డబ్బాలో, రవీంద్రనగర్లో 15-



40లక్షలతో పొలం బాట కార్యక్రమం శంకుస్థాపన చెసి, కర్జెల్లి నుండి గూడెం వరకు రోడ్డు మరుమత్తు పనులు అధికారులతో కలిసి పరిశీలించారు, రణవెల్లి, గంగాపూర్ జీపీ లకు నూతన భవనాలు మంజూరు కాగా భూమి పూజ చేశారు. అనంతరం బీటి పనుల కొరకు సీఎం తో మాట్లాడి నిధులు తెస్తానని అన్నారు. రోడ్డు మరుమత్తు పనుల తో బస్సు లు, వాహనాలు నడుస్తున్నాయని అన్నారు. మరుగున పడ్డ తుమ్మిడి హెట్టి తెరమేదికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..





# వ్యాపారస్తులకు శుభాకాంక్షలు తెలిపిన మంచిర్యాల మాజీఎమ్మెల్యే దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మంచిర్యాల ,20,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు నడిపెల్లి దివాకర్ రావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఇతర పార్టీ నాయకులు మంచిర్యాల పట్టణంలోని ప్రతి షాపు వద్దకు వెళ్లి వ్యాపారస్తులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ నాయకులు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మంచిర్యాల కార్పొరేషన్ నాయకులు, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత మంచిర్యాల లో గ్లోబల్ అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం – 2025

**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణం లో మంగళవారం "గ్లోబల్ అయోడిన్ డిఫిషెన్సీ డిసార్డర్స్ ప్రివెన్షన్ డే %-% 2025"ను పురస్కరించుకుని, పాత మంచిర్యాల ప్వర్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్రతాప్, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ స్నేహిత, మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్సీ సిబ్బంది మరియు ఏఎన్ఎం లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ స్వామి ఎచ్ఈఓ, ఇతర ఆరోగ్య సిబ్బంది అయోడైన్ ఉప్పు పరీక్షా కిట్ (సాల్ట్ టెస్టింగ్ కిట్ ) ద్వారా ఉప్పులో అయోడిన్ ఉనికిని ప్రజలకు ప్రదర్శించారు. ప్రజలకు అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులు, గోయిటర్, మానసిక అభివృద్ధి లోపం వంటి సమస్యలను నివారించడానికి అయోడైన్ కలిగిన ఉప్పు వాడకం అత్యంత అవసరమని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంతో పాటు టొబాకో ఫ్రీ యువతా ప్రచారం, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించారు . వీటివల్ల యువతలో ఆరోగ్య చైతన్యం పెంచడం అలాగే మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం లక్ష్యం అని తెలిపారు . .ప్రజలందరూ రోజువారీగా అయోడైన్ కలిగిన ఉప్పు మాత్రమే వినియోగించి, ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని పాల్గొన్న అధికారులు సూచించారు.



# రిటైర్డ్ సింగరేణి జిఎం మృతి పట్ల సంతాపం




**జైపూర్: అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** ఇటీవల మృతి చెందిన సింగరేణి రిటైర్డ్ జిఎం ఎల్ లక్ష్మీనారాయణ,ఆత్మకు శాంతి చేకూరాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు సంతాపం తెలిపారు, జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్లాంట్‌కు ఆయన చేసిన సేవలను కొనియాడారు, సింగరేణి తన వ్యాపారి విస్తరణలో భాగంగా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో లక్ష్మీన -ారాయణ విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. రిటైర్మెంట్ అనంతరం కూడా వారు పవర్ ప్లాంట్ నిర్మాణ బాధ్యతల సలహాదారుగా దాదాపు 10 సంవత్సరాలు సేవలందించారని తెలియజేశారు. పవర్ ప్లాంట్ నిర్మాణం నుంచి విద్యుత్ ఉత్పత్తి వరకు ఇటు సింగరేణి అధికారులతో, అటు ఎన్టిటి పిసిబిహెచ్ఎల్ అధికారులతో సమన్వయం చేస్తూ అన్ని రకాల అనుమతులను తీసుకురావడంలో వారు కీలకపాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం మనందరం ఇలా ఇక్కడ ఉన్నామంటే వారు చేసిన సేవలు అని కొనియాడారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

# బీజేవైఎం నిర్మల్ జిల్లా కార్యదర్శిగా ముడుగు ప్రవీణ్.




**జన్నారం,అక్టోబర్21(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ కు చెందిన ముడుగు ప్రవీణ్ ను నియమిస్తున్నట్లు నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ నియామక పత్రం జారీ చేశారు. నూతనంగా నిర్మల్ జిల్లా బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ కి మరియు సహకరించిన బిజెపి మండల నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకై కృషి చేస్తానన్నారు.

# డిసిసి పదవులపై ప్రజల అభిప్రాయాలను కూడా స్వీకరించాలి



**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో డిసిసి పదవులకోసం చాలామంది దరఖాస్తులు చేసుకున్నారని అధిష్టానం దరఖాస్తులను పరిశీలించి ఎవరైతే ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కాపాడిన నాయకులు ఎవరో తెలుసుకొని ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ మహమ్మద్ షకీల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తుంగల మల్లేష్, ఆడెపు మహేష్, మహమ్మద్ అస్లం, గుంపుల శంకర్, యూత్ నాయకుడు అచ్చ శివ, మాజీ ఎంపిటి సి వెంకటలక్ష్మి లు ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పెద్దలు ,ప్రస్తుత మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్ సాగర్ రావు లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు టిఆర్ఎస్ పాలనలో నాయకులకు కార్యకర్తలకు, రైతులకు , విద్యార్థులకు, ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పిన నాయకులు అని అన్నారు . ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సభ్యత్వాన్ని ముందంజలో చేసిన నాయకులని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని చెప్పి మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని కల్పించే నాయకుడన్నారు . సురేఖమ్మ మహిళల పట్ల సొంత తల్లిలా చూసుకునే మాతృమూర్తి అని అన్నారు . అధిష్టానం డిసిసి పదవి కోసం అబ్జర్వర్లను పంపించడం జరిగిందని వీరు అన్ని అభిప్రాయలను ప్రజల నుంచి కూడా తీసుకోవాలని కోరారు .



# జిల్లా స్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటి జోనల్ స్థాయికి ఎంపికైన స్లేట్ విద్యార్థులు

**జన్నారం,అక్టోబర్21(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని విద్యా భారతి హై స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న జరిగిన అండర్ 14 జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ లో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 జిల్లాస్థాయి చెస్ పోటీలలో స్లేట్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు డి సాహిత్, ఏ నిహాల్ వర్మ, బాలికల విభాగంలో రిషి మనోజ్ఞ, ఆధ్య శర్వాణి లు జిల్లాస్థాయిలో సత్తా చార్టి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జోనస్సా ఇంచెస్ పోటీలకు ఎంపికైన ఆ నలుగురు విద్యార్థులను స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ,డైరెక్టర్ ఏను రజిత రెడ్డి ,ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు భానోత్ సంతోష్, మంతెన నగేష్,జ్యోత్స్న,కృష్ణ లు అభినందించారు.

# 22వ తేదీలోగా ప్రతి ఉద్యోగి వివరాలు నమోదు చేసుకోవాలి

**✦జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి పోర్టల్ లోని హెచ్.ఆర్. మాడ్యూల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని కొమురం భీం జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, చరవాణి నెంబర్ నవీకరించుకోవాలని, అన్ని వివరాలు నమోదు చేసుకున్న తర్వాత అక్టోబర్ నెలకు సంబంధించిన వేతన బిల్లులు ప్రాసెస్ చేసుకోవాలని ఒకవేళ వివరాలు నమోదు చేసుకోనట్లయితే డి.డి.ఓ. లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ లో ఓపెన్ కాదని తెలిపారు కొమురం భీం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను డి.డి.ఓ.లు కచ్చితంగా నమోదు చేయాలని, వివరాలు నవీకరించుకోని వారికి అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాలు మంజూరు కావని తెలిపారు. సి.పి.ఎస్. పరిధిలో వచ్చే ఉద్యోగులు సైతం తమ వివరాలు పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ కు అనుసంధానం చేసుకోవాలని, బ్యాంకు ఖాతా నంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్, జిమెయిల్ అడ్రస్, చరవాణి నెంబర్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు






## నేడు మంచిర్యాలలో "తెలంగాణ రాజ్యాధికార పార్టీ" జిల్లా సమావేశం

**హాజరు కానున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్**

**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** నేడు మంచిర్యాలలో "తెలంగాణ రాజ్యాధికార పార్టీ" జిల్లా సమావేశాన్ని ఏర్పాటు చశారు . ఈ కార్యక్రమానికి పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు ,కార్యకర్తలు హాజరు కావాలని, ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ ముఖ్య అతిథి గా పాల్గొంటారని మంచిర్యాల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ సమవేశం లో తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ "జిల్లా కమిటీని", "నియోజకవర్గం ఇంచార్జ్" లను నియమించి, వారిని "తెలంగాణ రాజ్యాధికార పార్టీ" రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ ప్రకటిస్తారని తెలిపారు .అదే విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా మంచిర్యాల జిల్లాకి వస్తున్న కొమ్ముల ప్రవీణ్ రాజ్ కు మంచిర్యాల జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండభి , అలాగే మంచిర్యాల జిల్లా ప్రజలతరుపున, తీన్మార్ మల్లన్న అభిమానుల తరపున గతం సుస్వాగతం పలకాలని కోరారు . తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకుల నియామక కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు, మేధావులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ మిత్రులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు .

## కోడిపందాల స్థావరాలపై పోలీసులమెరువు దాడి..

**స్వాధీనం, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు....ఎస్సై అనీల్ కుమార్...**

**చింతలమానేపల్లి: 21అక్టోబర్(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ ఎస్సై ఆధ్వర్యంలో కోడి పందేల శిబిరాలపై పోలీసులు మెరుపు దాడి చేసి మూడు కోడిపుంజులను నగదు స్వాధీనం చేసుకున్నారు. పెంచికల్ పేట్ మండలం మురళి గూడ, కమ్మర్ గాం, గ్రామ సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బందితో వెళ్లి కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 3కోడిపుంజులు, రూ. 9400 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొనీ ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



# నవంబర్ నెలలో డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి మాజీ విశ్రాంత కార్మికులు అనగా ప్రతి నెల బొగ్గు పెన్షన్ తీసుకునే పెన్షనర్లు ప్రతి ఏడాది సమర్పించే డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ను నవంబర్ నెలలో సమర్పించాలని గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్ ) ప్రాంతీయ కార్యాలయ కమీషనర్ హరి ప్రచౌరీ మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఈ అంశంపై జార?ండ్ రాష్ట్రం, ధన్బాద్ లో గల బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ప్రధాన కార్యాలయము కమిషనర్ కు లేఖ రాశారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ( డీఎల్ సి ) ప్రచారం 4.0 నవంబర్, 2025 లో భారతదేశం అంతటా 2000 నగరాలు పట్టణాల్లో జరుగునున్నదని , ఈ ప్రచార సమయంలో డిఎల్ సి సౌకర్యాలను పెన్షనర్లు పొందడానికి బొగ్గు గనుల పెన్షనర్లు పాల్గొనే విషయంపై ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా కమిషనర్ హరి పచౌరి మాట్లాడుతూ, సంబంధిత ప్రాంతీయ కార్యాలయ అధికారి పరిధి గోదావరిఖని అన్ని ప్రాంతాల్లో సింగరేణి మాజీ విశ్రాంత కార్మిక పెన్షనర్లు ఈ ప్రచార సమయంలో సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ డిఎల్ సి ని సమర్పించే అంశం ప్రధాన నినాదంగా ప్రత్యేక ప్రచారాన్ని ఆయా తేదీల్లో నిర్వహిస్తున్నామని, పెన్షనర్లు తమ లైవ్ సర్టిఫికెట్ ను డిజిటల్ గా, సరళంగా ఉచితంగా సమర్పించడానికి వీలు కల్పించడం దీని ఉద్దేశమన్నారు. దీని ప్రకారము గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కార్యాలయంలో నవంబర్, 2025 నెలలో ఎవరైతే పదవి విరమణ చేసి పెన్షన్ ప్రతి నెల తీసు కుంటున్నారో అలాంటి వారి సౌలభ్యం కోసం ఈ కార్యాలయం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని 4.0 గ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రచారం కోసం శిబిరాల, వేదిక, ఇతర వివరాల షెడ్యూల్ ను వివరించారు. వచ్చేనెల అనగా నవంబర్లో 3 మరియు 4 తేదీల్లో రామగుండం -1 ఏరియాలో, అలాగే 6, 7 తేదీల్లో రామగుండం ఏరియా-హెచ్ లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా 10,11 తేదీల్లో రామగుండం - 3 మరియు ఎన్ ఈడిపిసి, హైదరాబాదులో, 12,13 తేదీల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో, 17,18 తేదీల్లో మందమర్రి ఏరియా లో, 24,25 తేదీల్లో బెల్లంపల్లి ఏరియా -కం గోలేటి ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.




ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి ఏరియాలో 19,20 తేదీల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇక 26 న కార్యాలయానికి దాదాపుగా దగ్గరే ఉండే ఏరియాలైనా ఈశ్వర కృప వృద్ధాశ్రమం, వీర్లపల్లి, రామగుండం ఏరియా ఒకటి లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గోదావరిఖని సీఎం పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కూడా నవంబర్ 3 నుంచి 28 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కమిషనర్ వివరించారు. కావున గోదావరిఖని సీఎంపిఎఫ్ ఆఫీస్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని విశ్రాంత మాజీ కార్మికులైన పెన్షనర్లు తాము ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతినెలా వారికి పెన్షన్ సక్రమంగా వచ్చేలా చూసుకోవాలని కమిషనర్ హరి పచౌరీ సూచించారు. అలాగే ఈ సమాచారాన్ని హైదరాబాదులోని సింగరేణి భవన్ సిఎండి కార్యాలయానికి కూడా లేఖ ద్వారా వివరాలను పంపించడం జరిగిందని. గోదావరిఖని పరిధిలోని డీఎల్సి ప్రచారాన్ని నిర్వహించడానికి సింగరేణి యాజమాన్యం అన్ని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాటు చేయాలని అన్ని ఏరియా కార్యాలయాలు కూడా దిశా నిర్దేశం చేయాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సంబంధిత గనులన్నింటినీ బొగ్గు గనుల పెన్షనర్లకు డిఎస్ సి ప్రచారం గురించి తెలిపిన షెడ్యూల్ ప్రకారము డిఎల్ సి కేంద్రాల్లో తెలియజేయాలని కూడా కోరామన్నారు. ఈ స్పెషల్ ప్రోగ్రాం కు హాజరు అయ్యే పెన్షన్ దారులు తమ వెంట డిజిటల్ జీవన్ ప్రమాణ పత్రాన్ని సమర్పించాలని, పెన్షనర్లు ఆధార్ లింక్ మొబైల్ నంబర్ ను సమర్పించడానికి తమ వెంట పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను, అదేవిధంగా ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ లను కూడా తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని మరోసారి ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం..ఎంపీడీవో ఆల్బర్ట్

**చింతల మానేపల్లి:22అక్టోబర్:(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పెంచికల్ పేట్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ ఎల్కపల్లి, పోతపల్లి, చెడ్వాయి, దరోగపల్లి గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశంనిర్వహించారు.. ఈ సమావేశములో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించనివారు త్వరగా పనులు ప్రారంభించాలని, పనులు ప్రారంభమైన లబ్దిదారులు ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలనీ, ఇల్లు కట్టడానికి స్థోమత లేనివారికి స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కట్టు కోవటానికి రుణం మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు. ఈ రుణాలు కావలసిన వారు ఐకేపీ ఏపీఎం సంప్రదించలాని తెలిపారు. సమావేశం అనంతరం ఆయా గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇల్లులను పరిశీలించారు. ఈ సమావేశం లో ఏఈ సందీప్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు, జయశ్రీ, రాకేష్, మధుకర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.






# బిజెపి కార్యకర్తలుగా అందరం రామరాజ్యం వైపు పనిచేస్తున్నాము

చెడుపై మంచిని పెంచుతమో అపుడే నిజమైన రామరాజ్యం వస్తుంది ▫ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్

**మంచిర్యాల ,21,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):**బిజెపి కార్యకర్తలుగా అందరం రామరాజ్యం వైపు పనిచేస్తున్నామని చెడుపై మంచిని పెంచుతమో అపుడే నిజమైన రామరాజ్యం వస్తుందని , రాబోయే రోజుల్లో మంచిర్యాల జిల్లాలో బిజెపి కార్యకర్తలు మంచి కోసం కృషి చేస్తారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ కోరారు . దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం బిజెపి నాయకులు ,పట్టణంలో తిరిగి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల పట్టణం లోని వ్యాపారస్తులందరికి రాబోయే సంవత్సరం కూడా వారి వ్యాపారం బాగుండాలని ,మంచి జరగాలని,అభివృద్ధి చెందాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఈ సందర్భంగా కోరారు . పట్టణం లోని వెంకటేశ్వర థియేటర్ నుంచి పట్టణం మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, గంగారెడ్డి రోడ్ లో గల ప్రతి షాప్‌కి వెళ్లి వ్యాపారులకు దీపావళి శుభాకాంక్షలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపార . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ జీఎస్టి ని తగ్గించడం తో ధరలు తగ్గడం తో ఇక్కడ మార్కెట్లు కొనుగోలు దారులతో కల కల లాడుతున్నాయని , టివి ఫ్రిజ్ ,కూలర్ ఇలా ప్రతి వస్తువు ధర తగ్గడం తో వకొనుగోలు పెరిగి వ్యాపారులు ,ప్రజలు సంతోశంగా



ఉన్నారని అన్నారు .పండుగ సందర్భంగా ప్రజలు ఎక్కువగ కొనుగోలు చేస్తుంటారని తెలిపారు . ప్రధాని మోడీ జీఎస్టిని తగ్గించిన సందర్భంగా ఇక్కడి అన్ని వర్గాల వ్యాపారస్తులను కలుసుకున్నట్లు తెలిపారు .అదేవిధంగా జిల్లా ప్రజలకు కూడా దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు .ప్రజలకు కూడా మంచి జరగాలని, వారు కోరుకున్న కోర్కెలు ఈ సంవత్సరం నెరవేరాలన్నారు.ఏఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామి రెడ్డి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, పల్లి రాకేష్, కర్రె లచ్చన్న, బింగి ప్రవీణ్, బోయిని దేవేందర్, ఆకుల నరేందర్, కాశెట్టి నాగేశ్వర్ రావు, చిరంజీవి, తరుణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి : ఏసిపి రవి కుమార్.

**మందమర్రి , అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణకై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదట బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, సాయుధ పోలీసులు "శోక్ శస్త్" నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతు పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, అమరవీరుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్



చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో అక్టోబర్ 21న చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ మును ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** నిర్మల్ కేంద్రంలో ఈరోజు తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా





ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# ప్రజా మనిషి స్వర్గీయ ఎంపీ రాథోడ్ రమేష్

**బాదనకుర్తి లో విగ్రహ ఆవిష్కరణలో ఎంపీ గెడం నగేష్ వెల్లడి**

**ఖానాపూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజల మనిషిగా పేరుగాంచిన ఖానాపూర్ మాజీ శాసనసభ్యుడు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ రాథోడ్ రమేష్ విగ్రహాన్ని ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి గ్రామంలో బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ రాథోడ్ రమేష్ పుత్రులు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితిష్ రాథోడ్, రాహుల్ రాథోడ్లు దీపావళి పర్వదిన సందర్భంగా బాదనకుర్తి వీడీసీ కమిటీ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గొడం నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆయన సేవలు మరువలేనివని భాదన్ కుర్తి గోదావరి బ్రిడ్జి నిర్మాణానికి ఎనలేని కృషిచేసిన స్వర్గీయ రాథోర్ రమేష్ సేవలను గ్రామస్తులు గుర్తించడం అభినందనీయమని అన్నారు కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, అంకం మహేందర్, పుప్పాల ఉపేందర్, కీర్తి మనోజ్,నల్ల రవీందర్ రెడ్డి, గడ్డం రవీందర్,మల్లయ్య, బుచ్చన్న, గిరి భూమన్న, లింబాద్రి,తుప్ప రమేష్, కమలాకర్, చుక్క సురేందర్,వెంకటేష్, రవీందర్, వెంకట్రాములు,మురళీధర్ రావు, రాజు,శ్రీనివాస్,అనీల్ రావు, రాజలింగం, బాలాజీ, రమేష్, రాకేష్, శేఖర్, గ్రామ పెద్దలు గుడాల రాజన్న,శనిగారపు శ్రవణ్,మురళీ, లింగా గౌడ్, అంబటి నడ్పిన్న, అడ్వాల రాజేశ్వర్, స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ లో హామీలు ఇవ్వలేను

**ఖానాపూర్ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి ) :**ఖానాపూర్ మండలంలోని స్వయంభుగా వెలసిన సుర్జాపూర్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్ సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు రాథోడ్ రాము నాయక్ సభ్యులు ఆహ్వానించగా అర్చకులు కోటపల్లి అనీష్ ఆచార్య నితీష్ ఆచార్యులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీ నగేష్ తో పాటు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితిష్ రాథోడ్ఇతర నాయకుల కు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ సందర్భంగా సూర్జా పూర్ గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ధర్మసత్ర ఆధునికరణకు10లక్షల నిధులు ఇవ్వాలని కోరారు గతంలో సైతం హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు అయితే ఎన్నికల కోడ్ నవంబర్ 14 వరకు ఉన్నందున ఎలాంటి హామీలు ఇవ్వలేనని స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం దృశ్య ఈ ప్రాంతానికి పర్యటనకు వచ్చామన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి అంక%శీ% మహేందర్ తోకల బుచ్చన్న పుప్పాల ఉపేందర్ మనోజ్ రవి లతోపాటు గ్రామస్తులు గాజుల గంగన్న వెంకట్ రాములు బిక్కి రాజన్న పాల్గొన్నారు



# ఆయన రూటే సపరేటు

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి అ క్రమాల వల్ల గ్రామస్తులు, చివ రికి ఆ పాఠశాలలో చదు వుతు న్న విద్యార్థులు, గ్రామస్తులు, చివరికి తోటి ఉపాధ్యాయులు కూడా విసుగెత్తారు. గత కొంత కాలం నుంచి పొన్న గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో అవి నీతి అక్రమాలు పెద్ద ఎత్తున జ రుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత కూడా స్ప ష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రదానో పాద్యాయుడు మాకొద్దు బాబో య్ అనే స్థాయికి చేరుకుంది. గుట్టు చప్పుడు కాకుండా ప్ర ధానోపా ధ్యాయుడు పిల్లలు తినే బియ్యం నుంచి స్వావెం జర్ కు చెల్లించాల్సిన వేతనం వరకు మాయం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఆ ప్రధానోపాధ్యాయుడు అవి నీతి అక్రమాలకు పాల్పడుతూ పాఠశాలకే చెడ్డ పేరు తెచ్చి పె డుతున్నారు. బియ్యం అక్ర మంగా బ్లాక్ మార్కెట్ కు తర లిస్తుండగా గ్రామస్తులు పట్టు కొని ఆరా తీయడంతో ఈ తన చేస్తున్న అవినీతి అక్రమాలన్నీ వెలు గులోకి వచ్చాయి. దీనికి సం బంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పొన్న ప్రాథమిక పా ఠశాలలో ఒకటవ తరగతి నుం చి ఏడవ తరగతి వరకు విద్యా ర్థులు దాదాపు 65 మంది చదు వుకుంటున్నారు. 4 గురు ఉపా ధ్యాయులు కూడా ఉన్నారు. వీరికి మధ్యాహ్న భోజనం ప్రతి రోజు ఇవ్వాల్సిన బియ్యంను మిగిలిచ్చుకుంటూ ప్రతినెల బ్లా క్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవ ల దాదాపు ఒక క్వింటాల్ బి య్యము బ్లాక్ మార్కెట్ కు త రలిస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నట్లు గ్రామస్తులు తెలి పారు. ఆ బియ్యం పట్టుకుని ప్రధానోపాధ్యాయుడిని నిలదీ యగా ఆయన ఇతర పాఠశా లకు తీసుకువెళుతున్నానని తమను పక్కదో పట్టించారని పేర్కొన్నారు. ఈ బియ్యం అక్ర మ రవాణాపై మండల, జిల్లా అధికారులకు కూడా సమాచా రం చేరవేసినట్లు తెలిపారు. బి య్యంతో పాటుగా పిల్లలకు రా యడానికి వచ్చిన నోటుబుక్కు లను సైతం బ్లాక్ మార్కెట్ లో విక్రయించినట్లు గ్రామస్తులు తె లిపారు. ఇదిలా ఉండగా ఆ పాఠశాలలో గత 20 సంవత్స రాలుగా పనిచేస్తున్న స్కావెంజ ర్ చౌహన్ మనోహర్ కు చెంది న నెల సరి వేతనం కూడా నొ క్కేశాడని గ్రామస్తులు తెలిపా రు. చాలీచాలని వేతనంతో కా లం వెళ్లదీస్తున్న ఆ స్వావేంజ ర్ లకు ప్రభుత్వం ఇటీవలే వేత నాలు పెంచింది.



12 వేల రూ పాయలు స్వావెంజర్లకు వే తనం ప్రకటించింది. ఈ నేప థ్యం లో ఆ స్వా వెంజర్ కు ప్రతీ నెలా రూ 12 వేలు చెల్లిం చాల్సిన వేతనం నుండి గత సంవత్సరకాలంగా ఈ ప్రధానో పాధ్యాయుడు సూర్య ప్రకాష్ దిగమింగుతున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. ప్రతీ నెలా స్వావేంజర్ మనోహర్ కు కే వలం మూడు వేలు ఇచ్చి మిగ తా సొమ్ము డబ్బులు కాజే శా డని చెప్పారు. ఈ బియ్యం ప ట్టుకోవడంతో ఆ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడి అవినీతి అక్రమాలన్నీ వెలుగు లోకి వచ్చినట్లు గ్రామస్తులు తె లిపారు. పాఠశాలలో పని చేసే స్కేవెంజర్ కు కేవలం ప్ర తినెల 3000 వేతనం ఇస్తూ మిగతా డబ్బునంతా ప్రధానో పాధ్యా యుడు కాజేసిన్నట్లు వెలుగు లోకి వచ్చిందని గ్రామస్తులు చె ప్పారు. గ్రామస్తులంతా సమా వేశం ఏర్పాటు చేసి ఈ ప్రధానో పాధ్యాయుడు చేసిన అవినీతి అక్రమాల చిట్టావిప్పగా దాదా పు స్కావెంజర్ కు చెందిన దా దాపు 65000 వేతనం డబ్బు దిగమింగినట్లు వెలుగు లోకి వచ్చిందని గ్రామస్తులు తెలిపా రు. ఈ అవినీతి పై నిలదీయ గా ఈ డబ్బులను వెంటనే చె ల్లించాలని లేదంటే పోలీసుల కు అప్పగిస్తామని గ్రామస్తులు భయపెట్టించడంతో వెంటనే కాజేసిన విషయం ఒప్పుకొని వెంటనే చెక్కు రాసి ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ వి షయం మండల విద్యా అధికా రితో పాటు జిల్లా అధికారులకు కూడా సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా బియ్యం పట్టుకున్న రోజు విద్యార్థులంతా ఆందోళ నకు దిగారు. ఈ ప్రధానోపా ధ్యాయుడు మా కొద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. అంతేకాదు పాఠశాల ఎదు ట ధర్నాకు దిగారు. గతంలో ఈ పాఠశాలలో 120 మంది వి ద్యార్థుల సంఖ్య ఉండగా ఈ ప్రధానోపాధ్యాయుడి వ్యవహా ర శైలి వల్ల కేవలం 60 మంది విద్యార్థులకు దిగజారిందని, ఉపాధ్యాయులు కూడా ఇక్క డి నుండి బదిలీ పై వెళ్లి పోతు న్నారని గ్రామస్తులు చెప్పారు. ఈ పాఠశాలలో చదువుల పట్ల శ్రద్ధ వహించడం లేదని, ప్రధా నోపాధ్యాయుడు అవినీతికే ప్రాధాన్యతను ఇస్తున్నారని పే ర్కొన్నారు. ఈ ప్రధా నోపాధ్యా యుడిని ఇక్కడి నుండి తక్షణ మే బదిలీ చేయాలని, అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచా రణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని గ్రామస్తుల తో పా టు విద్యార్థులు కూడా డిమాం డ్ చేశారు. ఈ ప్రధానోపాధ్యా యుడు ఇక్కడ నే ఉంచితే తా ము పాఠశాలకు వెళ్ళమని, తామంతా ఇతర పా ఠశాలల కు వెళ్లిపోతామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ పాఠశాల లో విద్యాబోధన పూర్తిగా కుం టు పడుతోందని, ఉపాధ్యా యులు అవసరం ఉన్నప్పటికీ ఇతర చోట్లకు డిప్టేషన్ పై పం పిస్తున్నారని, దీంతో సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని గ్రామ స్తులు తెలిపారు. వెంటనే ఈ పాఠశాలకు చెందిన ప్రధానో పాధ్యాయుడు సూర్య ప్రకాష్ ను ఇక్కడి నుండి బదిలీ చే యాలని వారు డిమాండ్ చేశా రు. లేనట్లయితే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని గ్రామస్తు లు తెలిపారు.

## విచారణ జరుపుతున్నాం

పొన్న గ్రామానికి చెందిన ప్రా థమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సూర్య ప్రకాష్ పై అవినీతి అక్రమాలు ఆరోపణ లు వచ్చిన విషయం వాస్తవ మేనని మండల విద్యాధికారి సునీల్ కుమార్ తెలిపారు. ఇ టీవల పిల్లలు తిని బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న విషయం కూడా తమ దృష్టికి వచ్చిందని, స్కావెంజర్ కు చెం దిన వేతనం కూడా కాజేసిన ట్లు తమకు గ్రామస్తులు ఫిర్యా దులు చేశారని, ఆయన అవినీ తి అక్రమాలపై విచారణ జరు పుతున్నామని జిల్లా అధికారు లకు కూడా నివేదించామని తెలిపారు. ఈ ప్రధానోపాధ్యా యులు చేస్తున్న అవినీతి అక్ర మాలపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా జిల్లా అధికారులకు కూడా నివేదించినట్లు తెలిపా రు. ఈ ప్రధానోపాధ్యాయుని పై చర్యలు తీసుకొని విద్యార్థుల కు న్యాయం చేస్తామని ఆయన చెప్పారు.

**మండల విద్యాధికారి సునీల్**

## కలేక్టర్ , డిఇఓలకు ఫిర్యాదు

పొన్న ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్ జరుపుతున్న అవినీతి అక్రమాలపై ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి, ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తాకు మంగళవారం గ్రామ స్తులు ఫిర్యాదు చేశారు. ఈ ప్ర ధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిరి కొం డ మండలంలోని రాయ గూడ గ్రామంలో జరిగిన గిరిజన దం డారి ఉత్సవాలకు హాజరైన జి ల్లా కలెక్టర్,( పిఓ ఐటిడిఏ) డి ఈఓ కు లిఖితపూర్వకంగా ఫి ర్యాదు చేసి అవినీతి అక్రమా లపై వివరించారు.

## పాఠశాలలో విద్యార్థినులకు బోధనతో పాటు మంచి సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న**



**లక్ష్మణ చాంద, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** విద్యార్థినులకు ఉత్తమ బోధనతోపాటు మంచి సౌకర్యాలను కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. మంగళవారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తరగతి గదులను, వంటశాలను శు భ్రంగా ఉంచాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతు విద్యార్థులు రోజు పాఠశాలలో చెప్పిన విద్యా బోధన అంశాలను క్రమం తప్పకుండా అవగాహన చేసుకుని ప్రణాళిక ప్రకారం పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి అన్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి నాణ్యమైన సరుకులను ఉపయో గించి గడువు ముగిసిన సరుకులను వాడరాదని పాఠశాల ప్రత్యేక అధికారికి తెలిపారు. అలాగే విద్యార్థినులు వాడే మరుగుదొడ్లను, స్నానాల గదులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలని సూచించారు. విద్యార్థినులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, బాలశక్తి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని ఆరోగ్య కార్డులను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిని నవిత, సహాయ అధికారిని రమాదేవి, నవీన, జ్యోతి, ఉపాధ్యాయినులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అవకతవకలకు ఆస్కారం లేదు



**బోథ్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల వివిధ నిర్మాణ దశలను మంగళవారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి దశ ఫోటోలను ఆన్లైన్లో ఇందిరమ్మ ఇండ్లు యాప్ ద్వారా నిక్షిప్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ఎం జి ఎన్ ఆర్ఇజిఎస్ పథకానికి అనుసంధానించడం ద్వారా 27 వేల రూపాయలను ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు వారి యొక్క ఉపాధి హామీ కార్డును ఈకేవైసీ చేయించుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో అంజయ్య ఉన్నారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకొనే అధికారం ఎవ్వరికీ లేదు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి )** చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరికి లేదని, ఇస్టారీ తిగా ప్రవర్తిస్తే పోలీసు చర్యలు తప్పవని ఇతరులకు ఇబ్బం దులు కలిగించకుండా ఉండా లని, కొందరు వ్యక్తులు పోలీస్ లు చేయవలసిన పనులు చే స్తూ చట్టాన్ని చేతిలోకి తీసు కునే చర్యలు చేశారని అమ్మా యిల ఫోటోలు అభ్యంత కరం గా ఉన్నాయని ఫోన్ లాక్కొని ఇద్దరు వ్యక్తులు ఇతరుల మొ బైల్ ఫోన్ లను బలవంతంగా చెక్ చేసి దౌర్జన్యం చేసిన ఆది లాబాద్ పట్టణానికి చెందిన ఇ ద్దరు వ్యక్తులు రాళ్ల బండి మ హేందర్, బండారి సంతోష్ లపై మావల పోలీస్ స్టేషన్ పరిధి లో కేసు నమోదు చేయడం జ రిగిందని ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. గత 20 న రాత్రి 9:30 గంటలకు, ఫి ర్యాదుదారు షేక్ సల్మాన్, తం డ్రి మోయిన్, వయసు 25 సం వత్సరాలు, మావల పోలీస్ స్టే షనులో ఫిర్యాదు నమోదు చే శారు. ఈ మేరకు 20 ఉదయం 11:30 గంటల సమయం, షేక్ సల్మాన్ తన స్నేహితుడు ఇ మ్రాన్ ఖాన్ తో ఆదిలాబాద్ లోని ఎం.ఎస్. బేకరీ, దస్నా పూర్ వద్ద స్నేహితులైన అ మ్మాయిలను కలిసేందుకు వె ళ్లారు. అక్కడకి రాళ్లబండి మ హేందర్, సంతోష్ మరికొందరు వ్యక్తులు వచ్చి, అమ్మాయిలకు సంబంధించిన అభ్యంతర కర మైన ఫోటోలు మీ ఫోన్ లో ఉ న్నాయి అని వారి సెల్ ఫోన్ లాక్కొని, వారిని దుర్భాషలా డి, చేతితో కొట్టారు. అనంత రం పోలీస్ స్టేషన్ లో అప్పగిం చారు. అనంతరం తదుపరి వారు అమ్మాయిలను బేకరీ నుండి బయటకు పంపించా రు. ఈ ఘటనపై మావల పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసా గుతుంది. చట్టం ప్రతి ఒక్కరికి సమానమేనని, ఎవరైనా ఎలాం టి సమాచారం అయినా పోలీ స్ లకు అందజేయాలని, పోలీ స్ చేయవలసిన పనులు మీరు చేయరాదు అని తెలిపారు. ఇ స్టారీతిగా ప్రవర్తిస్తూ ఇతరుల కు ఇబ్బందులు కలగజేస్తూ ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసు కోబడతాయని తెలిపా రు. ఇతరుల మొబైల్ ఫోన్ లను బలవంతంగా లాక్కొని చెక్ చేయడం, చట్టం ఉల్లంఘ నలకు పాల్పడినట్లే, వారిపై పో లీసు చర్యలు తప్పవని హెచ్చ రించారు.

## ఆదిలాబాద్ జిల్లా జాతీయ స్థాయిలో ప్రతిభ



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21,( ప్రజా జ్యోతి ):** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న “ఆది కర్మయోగి అభియాన్” “ధర్తి ఆబా జనభాగిదారీ అభి యాన్” కార్యక్రమాలలో ఆది లాబాద్ జిల్లా అగ్రస్థానాన్ని సా ధించి ప్రత్యేక గుర్తింపు పొం దిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఒక ప్రకటనలో తె లిపారు. ఈ రెండు జాతీయ స్థాయి కార్యక్రమాలలో తెలం గాణ రాష్ట్రం నుండి ఎంపికైన రెండు జిల్లాలలో ఆదిలాబాద్ జిల్లా ఒకటిగా నిలవడం గర్వ కారణం. జిల్లా స్థాయిలో గిరిజ న ప్రాంతాల అభివృద్ధి, కనెక్టి విటీ, ప్రజల భాగస్వామ్యం, స్థానిక వనరుల వినియోగం, గ్రామస్థాయిలో శిక్షణా కార్యక్ర మాల సమర్ధవంతమైన అమ లు కారణంగానే ఈ విజయా న్ని సాధించ గలిగామని తెలి పారు. కేంద్రం నుంచి సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్ అందుకోనున్న ఈ సందర్భం ఆదిలాబాద్ జి ల్లా అభివృద్ధి దిశగా తీసుకున్న వినూత్న చర్యలకు నిదర్శన మని కలెక్టర్ అభినందించారు. ఈ విజయానికి గిరిజన సంక్షే మ, ఐటిడిఏ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, అటవీ శాఖల అ ధికారులు, సిబ్బంది, క్షేత్రస్థా యి బృందాల సమన్వయ కృ షే ప్రధాన కారణమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమా ల ద్వారా గిరిజన ప్రజల సర్వ తోముఖాభివృద్ధి, ఆర్థిక స్వ యం సమృద్ధి సాధ్య మవు తుందని అన్నారు. స్థానిక స్థా యిలో భాగస్వామ్య పాలనను బలోపేతం చేయడం, శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యా ల పెంపుదల లక్ష్యంగా ముం దుకు సాగుతున్నామని పేర్కొ న్నారు. జిల్లా అధికార యం త్రాంగం సమన్వయంతో పని చేయడం వల్ల జాతీయ స్థాయి లో ఈ గుర్తింపు రావడం ఆనం దకరమని కలెక్టర్ అన్నారు.





# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి):** పోలీస్ అమర వీరులు చేసిన త్యాగాలు మరువ లేనివని వా రి సేవలు చిరస్మరణీయ మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిర క్షణ దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల అమర వీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అమర వీ రుల స్తూపం ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో అమరులైన పో లీసుల ముఖ చిత్రాలతో ఏ ర్పాటు చేయడం తెలంగాణ లోనే ప్రథమంగా ఉండటం వి శేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధా న న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఇతర శాఖల ఉన్నతా ధికారులు, పోలీసు ఉన్నతాధి కారులు ముఖ్యంగా అమర వీ రుల కుటుంబ సభ్యులతో కలి సి పుష్పగుచ్ఛాలతో స్తూపం వద్ద నివాళులర్పించారు. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినో త్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భా రీ ఏర్పాట్ల మధ్య అమర వీరు లను మనస్ఫూర్తిగా స్మరించు కున్నారు. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహణమే ముఖ్యంగా అసు వులు బాసిన 191 మంది పో లీసు సిబ్బంది, అధికారుల పే ర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు పేర్లు చదు వుతూ స్మరించుకున్నారు. మొ దటగా ఉన్నతాధికారులు అం దరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించా రు. అనంతరం సాయుధ పోలీ సులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వంద నాన్ని సమర్పించి, ఆయుధాలను త లకిందులుగా చేసి శోక్ శస్త్ర శ్ర ద్ధాంజలి ఘటించి, రెండు నిమి షాలు మౌనం పాటించి అమర వీరులను స్మరించుకున్నారు. తదుపరి అమరవీరుల కుటుం బ సభ్యులతో మాట్లాడి ఎలాం టి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన, పోలీ సు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని హా మీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ తమ కుటుంబ సభ్య లను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రా ణాలను సైతం అర్పిస్తుందని తె లిపారు. పోలీసులు నిస్వార్ధ మైన సేవలను అందిస్తారని వా రికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని సూచించా రు. ప్రతి సంవత్సరం అమర వీ రులను స్మరించుకుంటూ వారి కి ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేయాలని, వారి కుటుంబ స భ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చే యాలని తెలియజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాం టి సహాయ సహ కారాలైన అం దిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరిం చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడు తూ అక్టోబర్ 21న ప్రతి సంవ త్సరం జరుపుకునే అమర వీ రుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రి తం లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మ న పోలీసు సిబ్బందిపై చైనీయు లు దాడి చేశారని, ఈ ప్రదేశా న్ని హాట్ స్ప్రింగ్ గా పే ర్కొంటా రని, 1959 అక్టోబర్ 21న ఆ స మయంలో విది నిర్వహణలో వీరోచితంగా పోరాడి చేయ నీయుల చేతులు అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీరమరణం సందర్భం గా నిర్వహించడం జరుగు తుం దని తెలిపారు. ప్రతి సంవత్స రం అక్టోబర్ 21న దేశవ్యాప్తం గా ఫ్లాగ్ డే దినోత్సవాన్ని అమ రవీరుల ను స్మరించుకుంటూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి సంస్మరణ ఆదిలాబాద్ జిల్లా లో పది రో జులపాటు, ప్రజాహిత కార్యక్ర మాలను నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ము ఖ్యంగా నార్త్ తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు లు సంఘ విద్రోహశక్తులతో పో రాడి చిరస్మరణీయులైన విష యం గుర్తు చేశారు. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా లో 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘ విద్రోహశక్తులతో ప్రాణా లను కోల్పోయారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కో ల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తె లియజేస్తూ ఎలాంటి అవస రా లైన జిల్లా పోలీసు యంత్రాంగా న్ని సంప్రదించాలని సూచించా రు. అసువులు బాసిన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జి ల్లా పోలీసు యంత్రాంగం కొన సాగుతుందని తెలియజేశారు. జిల్లాలోని అమరవీరులను, వారి త్యాగాలను స్మరించ డాని కి రాష్ట్రంలో ఎక్కడ లేని విధం గా జిల్లా హెడ్ క్వార్టర్స్ లో వా రి ముఖ చిత్రాలతో అమర వీ రుల స్థూపాన్ని ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో అమర వీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేష న్ బి సురేందర్ రావు, డీ ఎస్పీ లు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, డిఎంహెచ్ ఓ న రేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జ యసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ ఎం భవాని ప్రసాద్, రెండవ బె టాలియన్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.





# హైటికాస్ ఆధ్వర్యంలో ఆదివాసీల ఉపాధి పెంపుదలపై అవగాహన

**బోథ్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** ఆదివాసి కుటుంబాల ఉపాధి పెంపుదలపై స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మిళితమై ఉన్న కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ప్రాంతానికి చెందిన ప్రస్తుత మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోకి వచ్చే ఇంధనపల్లి గ్రామ పంచాయతీలోని ఆదివాసి నాయికపోడ్ ఆవాసంలోని పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలను అభివృద్ధి పరిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ (హైటికాస్) ఆధ్వర్యంలో ఎంటర్ ప్రేన్యూషిప్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఈడిఐఐ) సంస్థతో కలసి ఆవాస కుటుంబాలతో స్థానిక పాఠశాలలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆవాస కుటుంబాలు అనాదిగా వారి వృత్తి ద్వారా స్థానిక అడవి నుండి సేకరించే వెదురు బొంగులతో తడకలను తయారు చేసి పరిసర గ్రామాల్లో అమ్ముకునే విధానాన్ని మరియు వారి స్థితిగతులను కుటుంబాల వారిగా ఆయా సంస్థల ప్రతినిధులు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. దాదాపు 70 కుటుంబాలతో ఉన్న ఈ ఆదివాసి నాయికపుపోడ్ కుటుంబాలకు ఎలాంటి వ్యవసాయ భూములు ఏ ఒక్కరికి కూడా లేవు. కాలానుగుణంగా తమ వృత్తి చేసుకునే తాము వ్యవసాయ కూలీలుగా కూడా పనులు చేస్తామని తెలిపారు. పొద్దు పొడవముందే అడవిలోకి వెళ్ళి వెదురును సేకరించి బద్దలుగా మార్చి సాయంత్రంకల్లా ఇంటికి వచ్చి తయారు చేసే తడకలకు కష్టానికి తగిన ధర రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువులు కూడా ముందుకు సాగక మధ్యలోనే ఆగిపోయి కూలీలుగా మారుతున్నారని ఆందోళన చెందారు. ఆవాస కుటుంబాల పరిస్థితులను సేకరించిన అనంతరం హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ ఉత్తర తెలంగాణ ప్రాంతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.వెంకట్ మాట్లాడుతూ.. అనాదిగా వెదురు బొంగులతో తయారు చేస్తున్న తడకల తయారీ స్థానంలో తక్కువ బొంగులను వాడుతూ అందమైన మరియు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కలిగిన వెదురు కళాకృతలను తయారు చేస్తే అధిక లాభాలు ఉంటాయని ఆయన వివరించారు.




అందుకోసం మహారాష్ట్రలోని చంద్రపూర్ లో వెదురు బొంగులతో అధునాతనంగా తయారు చేసే కళాకృతుల కేంద్రాన్ని సందర్శించే ఏర్పాట్లు చేస్తామని, అట్టి కేంద్రాన్ని సందర్శించేందుకు పలువురు రావాలని ఆయన సూచించారు. మహిళలకు కుట్టు శిక్షణ మరియు మగ్గం పనులతో లభించే ప్రయోజనాలను కూడా తెలిపారు. చదువులను మధ్యలో ఆపివేసిన వారి విద్యార్హతలకు తగిన స్థాయిలో ప్రథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా 45 రోజులపాటు బైక్,కార్, హౌజ్ వైరింగ్, డాటా ఎంట్రీ మరియు ఫుడ్ ప్రొడక్షన్ (చెఫ్,సర్వర్, వేయిటర్) రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి వెంటనే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను ఇప్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. అదే విధంగా మిత్ర ఫౌండేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ పి.చంద్రమోహన్ మాట్లాడుతూ.. స్థానికంగా తేనె ఉత్పత్తి చేస్తే కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని చెప్పారు. తేనె ఉత్పత్తి విధానాన్ని మరియు మార్కెటింగ్ మెళకువలను ఆయన వివరించారు. త్వరలోనే ప్రయోగాత్మకంగా కొన్ని తేనె ఉత్పత్తి పెట్టెలు తెప్పించి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈడిఐఐ కో ఆర్డినేటర్ బి.దేవేందర్ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడ్డ ఆదివాసి నాయకపోడ్ కుటుంబాలకు పలు రకాల నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ఉపాధి కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సంస్థల ద్వారా అందే అవకాశాలను అంది పుచ్చుకుని కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన కోరారు.

# జాతర్ల లో ఘనంగా దండారి సంబరాలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆదిలాబాద్ ఎంపీ**



**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి):** బజార్హత్నూర్ మండలం లో ని జాతర్లలో మంగళవారం రా త్రి గుస్సాడి %-% దండారి ఉత్స వాలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా గిరిజన క ళాకారులు సాంప్రదాయ వేష ధారణలో పాల్గొని తమ సాం స్కృతిక కళారూపాలను ప్రద ర్శించారు. డప్పుల మోగింపు, గుస్సాడి వేషాల సందడి, నృ త్యాలతో గ్రామం మొత్తం ఉ త్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల్లో ఎంపీ జి. నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంత రం గిరిజన కళాకారులతో కలి సి నృత్య ప్రదర్శనల్లో పాల్గొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడు తూ గిరిజనుల సాంప్రదాయా లు తెలంగాణ సంస్కృతికి ఆ భరణమని, ఈ కళారూపాల ను తరతరాలకు సంక్రమించే లా ప్రతి ఒక్కరూ కృషి చేయా లని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సాం స్కృతిక సంపద తెలంగాణకు ప్రత్యేక గుర్తింపునిస్తోందని, గిరి జన కళలు, ఉత్సవాలు కొత్త తరానికిస్ఫూర్తినిస్తాయన్నారు. ప్రభుత్వం ఈ సాంప్రదాయ క ళారూపాల పరిరక్షణ, ప్రోత్సా హానికి కట్టుబడి ఉందని తెలి పారు. జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ మాట్లాడుతూ గిరిజను లు ప్రదర్శించే గుస్సాడి %-% దం డారి నృత్యాలు వారి ఐక్యత, ఆత్మీయతకు ప్రతీకలని పేర్కొ న్నారు. తరువాత గిరిజన నా యకులు ఎంపీ, కలెక్టర్, ఎస్పీ లకు శాలువాలు కప్పి సన్మా నించారు. కార్యక్రమంలో గిరి జన నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నా రు.



# గిరిజన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21,( ప్రజా జ్యోతి):** ఆదివాసి గిరిజనులు వారి సం స్కృతి సాంప్రదాయాలను కా పాడుకుంటూ వారసత్వానికి అందించాలని, సంస్కృతి సాం ప్రదాయాన్ని కాపాడాలని ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు.సిరికొండ మండలం రాయిగూడ లో మం గళవారం రాత్రి సామ్రాట్ అశో క చారిటేబుల్స్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గుస్సాడి %-% దండారి ఉత్సవాలు ఘనంగా జరిగా యి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐ టి డి ఏ పీ ఓ ఖుష్బూ గుప్తా, ఎస్సీ, ఎ స్టీ కమిషన్ సభ్యురాలు నీల బాయి పాల్గొని గిరిజన కళాకా రులతో కలిసి నృత్య ప్రదర్శన లలో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాం గణంలో నిర్వహించిన ఈ ఉ త్సవాల్లో ప్రత్యేక పూజలు ని ర్వహించారు.స్థానిక గిరిజన కళాకారులు సాంప్రదాయ వేష ధారణలో పాల్గొని తమ కళా రూపాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గిరిజనుల సాం ప్రదాయాలు, సంస్కృతి తెలం గాణకు ప్రత్యేక గౌరవం తెచ్చి పెడుతున్నాయని అన్నారు. ఇ లాంటి ఉత్సవాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలు స్తా యని పేర్కొన్నారు. గిరిజన కళ ల పరిరక్షణకు ప్రభుత్వం కట్టు బడి ఉందని ఆయన తెలిపా రు. జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ మాట్లాడుతూ గిరిజను లు ప్రదర్శించే గుస్సాడి దండారి నృత్యాలు వారి ఆత్మీయత కు ప్రతీకలని అన్నారు.అనంతరం అధికారులను ట్రస్టు సభ్యులు, మహిళలు శాలువాలతో సన్మా నించారు. అంతకుముందు గ్రా మంలోని కొమురం భీం విగ్రహా నికి కలెక్టర్, ఎస్పీ, పి ఓ పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ముస్తాపురే అశోక్, గిరిజన నాయకులు, వి ద్యార్థులు, అధికారులు, ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీజీఎంఆర్ఎస్ జూనియర్ క ళాశాల, బాలికలు-2లో ఎక్స లెన్స సెంటర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉ న్నత స్థానాల్లో నిలవాలని జి ల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నా రు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం బంగారు గూడలోని టీజీఎంఆర్ఎస్ జూ నియర్ కాలేజ్ (బాలికలు)%-%2 లో ఎక్సలెన్స్ సెంటర్ కార్య క్ర మాన్ని ఆయన ప్రారంభించా రు. అనంతరం వృద్ధి, అభివృ ద్ధికి ప్రతీకగా రూపొందించిన చార్టును కలెక్టర్ ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, వి ద్యార్థులు కష్టపడి చదివి జీవి తంలో ఉన్నత స్థానాల్లో నిల వాలని సూచించారు. ప్రభు త్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఐఐ టి, నీట్, ఇతర జాతీయ స్థా యి పరీక్షల్లో విజయం సాధిం చాలని విద్యార్థులను ప్రోత్స హించారు. మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును ముందస్తుగా ప రిగణనలోకి తీసుకొని టి జి ఎం ఆర్ ఎస్ మెరుగైన అభ్యా సం, సామర్థ్యాన్ని పెంపొందిం చేందుకు ప్రత్యేకమైన కార్యక్ర మాలను అమలు చేస్తుందని క లెక్టర్ వివరించారు. అంతకు ముందు కార్యక్రమం ప్రారం భో త్సవంలో భాగంగా కేప్టెన్ సలీ మ్ ఉద్దీన్ లక్ష్యాలు, విజన్, వి ద్యార్థుల విద్యాసంబంధిత ప్ర తిభను, అభివృద్ధిని ప్రోత్స హించే విధానాలను వివరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికా రి షేక్ కరీం అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ జి. పల్లవి, అధికారు లు, అధ్యాపకులు, విద్యార్థు లు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.